విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
గురువారం 20 మార్చి 2025
8 పేజీలు

మిర్చికి రూ.21 వేల మద్దతు ధర ప్రకటించాలి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కౌలు రైతుల నుంచి పంటను కొనుగోలు చేయాలి
- ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్

విశాలాంధ్ర - బాపట్ల :

క్వింటా మిర్చికి రూ.21వేలు మద్దతు ధర ప్రకటించి కౌలు రైతుల నుంచే నేరుగా పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధి బృందం బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలంలోని, సంతమాగులూరు అడ్డరోడ్డు, కొమ్మాలపాడు, ఏల్చూరు తదితర గ్రామాల్లో పర్యటించి మిర్చి పొలాలను, కల్లాల్లో ఉన్న మిర్చిని పరిశీలించి మిర్చి ధరల గురించి రైతులను, కౌలురైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కౌలు రైతు ఒక ఎకరంలో మిర్చి పంట పండించడానికి రూ.2,52,500లు మేర ఖర్చు అవుతుందని సంత మాగులూరు అడ్డరోడ్డు గ్రామానికి మిగతా 2 లో ...

ఎమ్మెల్యేలు బాధ్యతగా పనిచేయాలి

- వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలి
- వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి
- విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి
- జిల్లా ఇంఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- జిల్లా అభివృద్ధిపై సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :

ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లా అభివృద్ధికి ముందుండాలని జిల్లా ఇంఛార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి మంగళవారం ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి సంబంధించి పనుల్లో పురోగతి ఉండాలని ఆ విధంగా రాష్ట్ర స్థాయిలో సంబంధిత ప్రాజెక్టులకు పనులకు నిధులు సకాలంలో సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని, ఎమ్మెల్యేలు కూడా సమన్వయంతో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు మరియు వేసవిలో తాగినీటి సమస్యతో పాటు విద్య వైద్యం సదుపాయాలు అదేవిధంగా రోడ్లు కాలువలు తదితర పనులకు సంబంధించి ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యలను కూడా ఎమ్మెల్యేలు మంత్రితో చర్చించారు ఈ సందర్భంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి సమన్వయమే కీలకం అని, అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ, అలాగే రానున్న వేసవిలో నీటి ఎద్దటిని నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గాలలో దేవాలయాల అభివృద్ధికి కి సంబంధించి సమావేశంలో జిల్లాకు చెందిన శాసనసభ్యులు తమ నియోజకవర్గాల్లోని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి నిధుల మిగతా 2 లో ...

ఫోర్జరీలపై దర్యాప్తు

'సిట్' టీంతో ఎస్పీ ఏఆర్ దామోదర్ సమీక్ష

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో నమోదైన నకిలీ డాక్యుమెంట్స్, స్టాంపులు, భూ అక్రమ, ఫోర్జరీకి సంబంధించిన 109 కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం అధికారులతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతి, నిందితుల అరెస్టు, చార్జి షీటు దాఖలు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి, కేసుల్లో సంబంధిత డాక్యుమెంట్స్, సీ.డీ ఫైల్స్ పలిశీలించి కేసుల సత్వర పరిష్కారానికి దోహదపడే పలు సూచనలు, మెలకువలను తెలియజేసారు. ఒకే ప్రాంతానికి చెందిన పలు కేసులను ఇతర పోలీస్ అధికారులకు కేటాయించారు. ఈ కేసుల్లో నకిలీ పత్రాలు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో జరిగిన భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని సిట్ అధికారులకు సూచించారు. నకిలీ డాకుమెంట్స్ గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆధారాలతో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు, రిజిస్ట్రార్ వారి సహకారం, సమన్వయంతో దర్యాప్తు చేయాలని మిగతా 2 లో ...

దర్శి ఏఎంసీ చైర్‌పర్సన్‌గా నాగవేణి

గొట్టిపాటి లక్ష్మీ సహకారంతో ఎన్నిక ఏకగ్రీవం 7 లో..

గ్రీన్ ఫీల్డ్ పోర్టు, నౌకాశ్రయం ఏర్పాటు చేయండి

- కేంద్ర మంత్రికి రాష్ట్రమంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వినతి

2లో

-విశాలాంధ్ర, యద్దనపూడి

బానిస బంధనాల నుంచి స్వేచ్ఛా ప్రపంచంలోకి..!

వెట్టిచాకిరీ నుంచి ఏడు కుటుంబాలకు విముక్తి

2లో

విద్యార్థుల బస్సులో మంటలు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చెరువుకొమ్మిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో విద్యార్థుల బస్సు దగ్ధమైంది. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం కందుకూరు గాయత్రి డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు సకాలంలో పరీక్షలు రాసేందుకు గాయత్రి కళాశాల యాజమాన్యం బస్సు సౌకర్యం కల్పించింది. విద్యార్థులు పరీక్ష రాసిన వెంటనే తిరిగి చెరువుకొమ్మిపాలెం ఉన్నత పాఠశాల వద్ద ఉంచుతారు. అనుకోకుండా బుధవారం మధ్యాహ్నం ఆగి ఉన్న బస్సులో ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెంది బస్సు దగ్ధమైంది. స్థానికులు బస్సులో మంటలు చెలరేగటంతో కొంతమంది మంటలు కొంతమేరకు అదుపు చేశారు. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వాళ్లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. అదృష్ట వశాత్తు ఎవరికి ఎలాంటి ప్రాణాష్టం గాని, గాయాలు గాని జరగలేదు, బస్సు డ్రైవర్ మాట్లాడుతూ బస్సుకు ఉన్న బ్యాటరీ ఎండలకు బాగా వేడెక్కి మంటలు చెలరేగి ఉంటాయని తెలిపారు.

తాళ్లూరులో బ్యారన్ దగ్ధం

రూ. 8లక్షల ఆస్తి నష్టం

విశాలాంధ్ర - తాళ్లూరు: మండల కేంద్రంలో బుధవారం ఇడమకంటి నాగి రెడ్డికి చెందిన బ్యారన్ దగ్ధం అయినది. తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో మంటలు చెలరేగటంతో పొగాకు మొత్తం దగ్ధం అయినది. మొత్తం రూ. 8 లక్షల విలువైన ఆస్తి నష్టం అయినట్లు బాధిత రైతు బంధువులు తెలిపారు. అద్దంకి అగ్ని మాపక సిబ్బంది సమాచారం ఇవ్వటంతో వచ్చి మంటలను అదుపు చేసారు.

పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేయాలని మంత్రిని కోరారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారు.అలాగే రానున్న రోజుల్లో నియోజక వర్గాల వారీగా సమావేశం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు.జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఈ సమావేశంలో మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రధానంగా సమగ్ర ప్రణాళిక ఆధారంగా ప్రాజెక్టుల అమలు, అభివృద్ధి పనుల వేగవంతం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై చర్చించామని మంత్రి తెలిపారు.ఈ సమన్వయ సమావేశానికి జిల్లా మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా శాసనసభ్యులు, దేవాదాయ శాఖ సెక్రెటరీ వినయ్ చంద్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ హాజరయ్యారు. జిల్లాలో ప్రగతి తీరును సమీక్షిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానంపై సూచనలు అందించారు.

ఫోర్జరీలపై దర్యాప్తు

(మొదటిపేజీ తరువాయి)

ఇళ్ల స్థలాలు, ప్లాట్లు, భూములపై రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా వెరిఫై చేసి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించా లన్నారు. ఈ కేసుల్లో దర్యాప్తు మరింత వేగవంతం చేసి నిందితులను సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేయాలని, పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీ నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్ మరియు సిట్ టీం సీఐలు పాల్గొన్నారు.

బానిస బంధనాల నుంచి స్వేచ్ఛా ప్రపంచంలోకి..!

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వారంతా రోజువారీ కూలీలు. వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకుని ఉపాధి కల్పిస్తామని ఆశ చూపారు కొందరు. అంతేకాదు... వారి అమాయకత్వాన్ని అదునుగా చేసుకొని బానిసత్వంలో బంధించారు. అయినవారికి, ఉన్న ఊరికి దూరంగా దీనస్థితిలో కాలం వెళ్లదీస్తున్న వారికి విముక్తి కల్పించారు జిల్లా అధికారులు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలతో తక్షణమే స్పందించి స్వేచ్ఛాయుత వాతావరణంలోనికి తీసుకువచ్చారు. అన్ని విధాలా అండగా ఉంటామని వారికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పిస్తూ బుధవారం కలెక్టరేట్లోని తన చాంబరులో రిలీఫ్ సర్టిఫికెట్లు అందించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తపట్నం మండలంలోని ఆలూరు, ఈతముక్కల గ్రామాలకు చెందిన ఏడు కుటుంబాలు చిలకలూరిపేట సమీపంలో జామాయిల్ తోటల్లో పనికి వెళ్లారు. వారి అమాయకత్వాన్ని, అవసరాన్ని, పేదరికాన్ని అవకాశంగా చేసుకున్న యజమాని, వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. గర్భిణి, బాలింతలతోనూ బలవంతంగా పని చేయిస్తున్నట్లు యానాది సంఘాల మహా కూటమి, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, ఇతర సంబంధిత శాఖల అధికారులు రంగంలోకి దిగారు. ఈ ఏడు కుటుంబాల్లోని మొత్తం 33 మందికి విముక్తి కల్పించి ఒంగోలు తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రిలీఫ్ సర్టిఫికెట్లతో పాటు స్వీట్లు, దుస్తులు, ఇతర వంట సరుకులను అందించారు. చట్ట ప్రకారం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించడంతో పాటు జీవనోపాధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బాధితుల్లోని ఆసక్తి, అర్హతను బట్టి తగిన శిక్షణ కూడా ఇప్పించాలని నిర్దేశించారు. అమానవీయ స్థితిలో ఉన్న తమకు స్వేచ్ఛ కల్పించిన జిల్లా కలెక్టరుకు బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్.డీ.వో. లక్ష్మీ ప్రసన్న, డీ.ఎస్.వో. పద్మశ్రీ, పౌరసరఫరాల సంస్థ డీ.ఎం. వరలక్ష్మి, తహసీల్దార్ మధు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్.సునీల్ కుమార్ (సార్డ్స్), శ్యామ్, పాషా, డేవిడ్ (ఐ.జె.ఎం) పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ పోర్టు, నౌకాశ్రయం ఏర్పాటు చేయండి

- **కేంద్ర మంత్రికి రాష్ట్రమంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వినతి**
- **గ్రీన్ ఫీల్డ్ పోర్టు ఏర్పాటుకు ముందడుగు : ఎమ్మెల్యే ఏలూరి**

విశాలాంధ్ర - యద్దనపూడి : చినగంజాం మండలంలోని మోటుపల్లి - పెద గంజాం గ్రామాల మధ్య తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు, నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నౌకాశ్రయం ఏర్పాటుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇప్పటికే కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యకు లేఖలు రాశారు. చిన్నగంజాం తీర ప్రాంతం పోర్టు నిర్మాణానికి అనువుగా ఉంటుందని అన్ని సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కేంద్ర మంత్రిని స్వయంగా కలిసి ఏలూరి రాసిన లేఖను సైతం అందజేశారు. తాజాగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 4వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ సమావేశంలో కేంద్రమంత్రికి గ్రీన్ ఫీల్డ్ పోర్టు మరియు నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కోరుతూ లేఖను అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చినగంజాం మండలంలోని మోటుపల్లి - పెద గంజాం గ్రామాల మధ్య తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు మరియు నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కోరారు. ఈ పరిశ్రమలు ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధితో పాటు, స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు. గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నౌకాశ్రయం, తయారీ భారీ యూనిట్ ఏర్పాటుకు ముందడుగు పడటం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే దీని ఆవశ్యకత పై కేంద్రమంత్రికి ఇప్పటికే లేఖ రాశామని పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటుకు కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కృషి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పర్చూరు నియోజకవర్గ దిక్సూచిగా మారుతుందన్నారు. వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి ఉద్యోగ అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు పలు పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే బీఎన్‌కు గాయాలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ పోటీలలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రకాశం జిల్లా సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ క్రికెట్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ కింద పడిపోవడంతో ఆయన ముఖానికి గాయాలయ్యాయి. వెంటనే వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. కుట్లు వేయవలసి ఉండటంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ప్రజాప్రతినిధుల క్రీడా పోటీలలో పాల్గొన్నారు.

మద్దతు ధర ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

చెందిన కౌలురైతులు చెల్లుబోయిన హనుమంతరావు, అందంకి నాగేశ్వరరావు, రామకృష్ణ, కొమ్మలపాడు చెందిన ఎస్ కె.ఖాదర్ భాషా పలువురు వివరించారు. ఒక ఎకరం మిర్చి సాగు చేయాలంటే ఎకరానికి రూ. 50వేలు ముందస్తుగా కౌలు చెల్లించాలన్నారు. మిరపనారుకు రూ. 22,500లు కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. ఎరువులు, పురుగు మందులకు సుమారు రూ. 80 మించి ఖర్చువుతుందన్నారు. దుక్కికి రూ. 40వేలు, కూలీలకు రూ. 40వేలు,మొత్తం పెట్టుబడికి వడ్డీ రూ. 20వేలు పైబడి చెల్లించాలన్నారు.నకిలీ మిరపనారు, కల్తీ పురుగుమందులు, నాణ్యతలేని ఎరువులు పర్యావరణంలో వచ్చిన మార్పుల వల్ల వైరస్ తెగుళ్ళు వల్ల పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోతుందని చెప్పారు. ఎకరానికి 20 క్వింటాలు రావాల్సి ఉండగా కేవలం 12 క్వింటాల లోపే దిగుబడి వస్తుందన్నారు.వచ్చిన పంటకు కూడా నాణ్యత లేదని కల్లాల్లోనే ఉన్న క్వింటా మిర్చిని రూ. 9వేలు నుంచి రూ. 10వేలకు మించి కొనుగోలు చేయటం లేదన్నారు.దీని వల్ల కనీసం ఖర్చులు కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు మార్కెట్‌కు తీసుకెళ్తే క్వింటాలకు రూ. 1000లు రవాణా చార్జీలు అవుతున్నాయన్నారు.మార్కెట్లో వివిధ రకాల పేరులతో క్వింటాలకు రూ. 450లు చొప్పున వసూళ్లు చేస్తున్నారని ఒక వేళ తీసుకు వెళ్లిన వెంటనే కొనుగోలు చేయకపోవడం వల్ల మరిన్ని ఇబ్బందులు పడుతున్నామని తమ భాదలను వివరించారు. ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ క్వింటాలు మిర్చి పండించడానికి రూ. 21వేలు పైగా ఖర్చు అవుతుందని కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర రూ. 11781లు ప్రకటించడం దుర్మార్గమన్నారు. గత మూడు నెలల నుంచి కాలయాపనతో చేస్తూ ఒక్క క్వింటాలు మిర్చిని కూడా కొనుగోలు చేయకపోవడం విచారకరమన్నారు.రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు ఐదు లక్షలు ఎకరాలపై మిర్చి పంట సాగు చేశారని దళారులు ,వ్యాపారస్తులు ఎక్కడికక్కడే సిండికేట్‌గా మారి రైతాంగ కష్టార్జితాన్ని కాజేస్తుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించడం సిగ్గు చేటున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడుతూ మిర్చి రైతులను ఏదో మేలు చేయబోతున్నట్లు సమాజాన్ని మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ధరల వ్యత్యాశ పథకం కింద ఆదుకుంటామని చెప్పి ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం భాదాకరమన్నారు. మాటల కోటలు దాటుతున్న చేతలు గడపలు దాటడం లేదని ఇప్పటికైనా మిర్చి రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే రైతులు దగ్గర నుంచి నేరుగా క్వింటా మిర్చికి రూ. 21వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి పండించే ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తద్వారా రవాణా ఖర్చులు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు,కౌలురైతుల సంఘంనాయకులు ఎస్ కె.ఖాదర్ బాషా, చెన్నుబోయిన హనుమంతరావు, రామకృష్ణ, మేకల రమణయ్య, ఆవుల యలమందయ్య పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గిరిజనుల అభివృద్ధి

గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు అభివృద్ధి జరుగుతుందని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన గిరిజనులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే చెంచులకు న్యాయం జరుగుతుందని, 5సంవత్సరాలుగా ఐటీడీఏ ను గాలికి వదిలేశారని, ప్రతి గిరిజనులకు చంద్రబాబు ప్రభుత్వంలో మేలు జరిగేలా చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే గిరిజన గూడెలలో మంత్రి గొట్టిపాటి చొరవతో వెలుగులు నింపామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులకు ఎలక్ట్రిక్ టూల్ కిట్లు, గిరిజనులందరికి పౌష్టికాహార కిట్లు అందజేశారు. గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏ వెంకట శివ ప్రసాద్, ఏపీఒ సురేష్ కుమార్, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-ముద్దమూరు : రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్లలో నమోదు కావాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని శంకరాపురం, నూజిలపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని రైతులందరూ మార్చి 31వ తేదీలోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో 9447 మంది పీఎం కిసాన్ లబ్ధిదారులకు గాను కేవలం5262 రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ నందు నమోదు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల ప్రకారం మార్చి 31వ తేదీ లోపు 75శాతం పీఎం కిసాన్ లబ్ధిదారులను నమోదు చేయాలని ఆదేశాలు ఉన్నవి. కనుక ఇంకా ఏపీ ఎఫ్ ఆర్ నందు నమోదు కాని రైతులు మీ గ్రామాల్లో గల వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. శంకరాపురం గ్రామ సర్పంచి కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు కృష్ణారెడ్డి, ఆనంద్ కుమార్, పాల్గొన్నారు.

పర్యాటకంగా 'కనిగిరి'ని అభివృద్ధి చేయాలి

నూకసాని బాలాజీని కోరిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గంలో టూరిజంను అభివృద్ధి చేయాలని పామూరు మండలం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మెరుబోయిన గంగరాజు యాదవ్, అష్రఫ్ రైస్ ట్రేడర్స్ అధినేత షేక్ చిన హాజీ మలన్లు ఏపీ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని కోరారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో నూకసాని బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సన్మానించారు. బైరెడ్డి మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు భైరవకోన, మోపాడు రిజర్వాయర్‌లను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరుచుటకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నూకసాని బాలాజీ స్పందిస్తూ భైరవకోన అభివృద్ధికి 50 లక్షల రూపాయలతో డిపిఆర్ పర్యాటక శాఖ కమిషనర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగినదని, అనుమతులు వచ్చిన వెంటనే కార్యాచరణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని బైరెడ్డి తెలిపారు.

పల్లె గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - వెలిగండ్ల: కందులను కొనుగోలు కేంద్రం వద్ద అమ్ముకోవాలి వ్యవసాయ అధికారి రంగకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గన్నవరం, గణేషుని పల్లె గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులు ఖరీఫ్ సీజన్లో పండించిన కంది పంటను ఏపీ మార్క్ఫెడ్ ద్వారా ఏర్పరచిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యము అమ్ముకోవాల్సిందిగా రైతులకు తెలిపారు ప్రభుత్వ మద్దతు ధర కంది క్వింటాలుకు రూ.7550గా నిర్ణయించింది కనుక రైతులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అందుకు గాను కంది ఈపంట నమోదు చేసుకున్న రైతులందరూ రైతు సేవకేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను. పీఎం కిసాన్ స్కీమ్ నందు ఎవరికైనా 19 ఇన్స్టాల్మెంట్ నగదు జమ కానిచో వారు సంబంధిత రైతు సేవ కేంద్రంలో సమాచారం తెలిపి సమస్యను పరిష్కరించుకొనవచ్చని వివరించారు. ప్రతి రైతు ఏపీ ఎఫ్ ఆర్. పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేపించుకొని ఫార్మర్ సెంట్రల్ ఐడి ను పొందవలని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు జరిగే అన్ని ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే రైతు నమోదు సంఖ్య ను కచ్చితంగా అమలు చేస్తారని తెలియపరిచారు.

కేజీబీవీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ కటకం సజన

విశాలాంధ్ర-పామూరు రూరల్ : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్స్ జరుగుచున్నవని ప్రిన్సిపాల్ కటకం సజన తెలిపారు. బీసీఎస్ టీ ఎస్సీ బలహీన వర్గాలకు చెందిన బాలికలు కేజీబీవీలో ప్రవేశ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ సజన తెలిపారు. చేరదలసిన వాళ్ళు 8498998619 ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు, లేదా కేజీబీవీ దగ్గరకు వచ్చి సంప్రదించాలని ఆమె కోరారు.

రబీ పంటల నమోదు జాబితా సరిచేసుకోవాలి

విశాలాంధ్ర - తాళ్లూరు: రబీలో వేసుకున్న పంటల నమోదు జాబితాను రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించటం జరిగిందని వాటి వివరాలను రైతులు సరిచూసుకోవాలని వ్యవసాయాధికారి ప్రసాద రావు అన్నారు. లక్కవరం, దోసకాయల పాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది నిర్వహించారు. అన్ని రైతు సేవా కేంద్రాలలో సామాజిక తనిఖీ, గ్రామ సభ, పంట నమోదు సూపర్ చెక్ పాదర్శకంగా రికార్డు చేసి జిల్లా కార్యాలయానికి పంపించటం జరుగుతుందని అన్నారు. వీఏఎ లు వీరాంజనేయులు, బార్గవి పాల్గొన్నారు.

ఎస్‌బీఐ సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-దొనకొండ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను సద్వినియోగం చేసుకోవాలంటూ డిప్యూటీ జనరల్ మేనేజర్ క్రిష్ణకుమార్ బి.ప్రభు తెలిపారు. స్థానికంగా ఆ బ్యాంక్ నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని అధికారికంగా బుధవారం ప్రారంభ కార్యక్రమంలో డీజీయం, ఏజీయం సూర్యప్రకాష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారికి బ్రాంచ్ మేనేజర్ సాయిరామ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. డీజీయం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎస్‌బీఐ సేవలను ప్రజలకు అందించేందుకు బ్రాంచ్ ఏర్పాటు చేశామని, ఇక్కడ ప్రతిభ కలిగిన మేనేజర్ అండ్ టీమ్ ఉన్నారని, ప్రజలకు అవసరమైన అన్నీ రకాల సేవలను సత్వరమే అందించగలరన్నారు. త్వరలోనే ఏటీయం ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం వారిని బ్యాంక్ సిబ్బంది శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ కె.సూర్య ప్రకాష్, క్యాషియర్ సుధాకరరెడ్డి, స్థానిక ప్రముఖులు, వ్యాపారులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏడుగురు గైర్హాజరు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రంలో గల బుధవారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు ఏడుగురు విద్యార్థుల గైర్హాజరైనారు. ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల్లో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో212 మంది విద్యార్థులకు గాను210 విద్యార్థులు హాజరైనారు. ఆదర్శ పాఠశాలలో 260 మందివిద్యార్థులకు గాను 255 మంది విద్యార్థులు హాజరైనారు. మొత్తం4 72 మందికి గాను 465 మంది హాజరైనట్లు డిపార్ట్మెంటల్ అధికారులు ఎస్ ఆదాం, మల్లికార్జున రావు తెలిపారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

విశాలాంధ్ర-పిసిపల్లి : పెదవరిమడుగు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు జంపని రమణారెడ్డి పీసీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.9 వేలు విలువచేసే బీరువాను బహూకరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. బుధవారం ప్రధానోపాధ్యాయులు దేగ అంజనేయులు ఇన్చార్జి ఉపాధ్యాయులు తిరుపతయ్య ఐటి ఉపాధ్యాయులు నాగార్జున్ రెడ్డి సమక్షంలో బీరువాను పాఠశాలకు చేశారు. జనసేన కార్యకర్త ఉన్నాం వెంగళరావు సహకారంతో పాఠశాలకు బీరువా బహూకరించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా దాతకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయేతర బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళల మనోబలానికి మారుపేరు సునీతా విలియమ్స్

తేళ్ళ అరుణ

విశాలాంధ్ర-ఒంగోలు : తొమ్మిది రోజుల ప్రయాణం కోసమని వెళ్ళి, తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండి నేడు అవనికి తిరిగి వచ్చిన సునీతా విలియమ్స్ మహిళాలోకానికి స్ఫూర్తి అంటూ ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ళ అరుణ కొనియాడారు. బుధవారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మహిళాభ్యుదయ సమితి మరియు నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అరుణ పైవిధంగా స్పందించారు. మహిళాశక్తిని లోకానికి చాటిన ఈ సంఘటన ప్రపంచ మహిళలందరికీ గర్వకారణమని ఆమె అన్నారు. నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడుతూ సముద్ర ఉపరితలం మీద భూమికి చేరుకున్న ఆమెను అభినందించడానికా అన్నట్లుగా చుట్టూ పదుల సంఖ్యలో చేరుకున్న డాల్ఫిన్ లను సోషల్ మీడియాలో చూడటం సంతోషం కలిగించిన దృశ్యంగా ఆమె అభివర్ణించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమె ఆగమనాన్ని స్వాగతించి అందరూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మారేపల్లి సూర్యకుమారి, నాళం నరసమ్మ, బీరం అరుణ, గుంటూరు శ్రీదేవి, మలాన్ భాను, సి.హెచ్. కనకదుర్గ, పి.నాగేంద్రమ్మ మహిళాభ్యుదయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఒరిజినల్ మార్కుల లిస్ట్ (సర్టిఫికెట్) పోయినది

ఒంగోలు నగరం రాజా పానకల రోడ్డు 14వ అడ్డరోడ్డు డోర్ నెంబర్ 4-1-35 లో నివాసం ఉంటున్న మార్టూరి సంతోష్ తండ్రి గోపి అను నేను 06-06-2022 న నా ఒరిజినల్ పదవ తరగతి సర్టిఫికెట్ మార్కుల లిస్ట్ (ఒంగోలులోని కోర్ట్ సెంటర్ వద్ద జిరాక్స్ కోసం వెళ్లగా అక్కడ నా ఒరిజినల్ మార్కుల లిస్ట్ పోయినది. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన ఈ క్రింది అడ్రస్‌కు చేర్చగలరు.

మార్టూరి సంతోష్, తండ్రి గోపి,
డోర్ నెంబర్ 4-1-35.
రాజాపానకల్ నగర్ 14వ రోడ్డు
ఒంగోలే పిన్ నెంబర్ 523 002 .
సెల్ నెంబర్ 93 90 80 23 46.

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 20 । మార్చి । 2025

శ్రీ హర్షణిలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర -ఒంగోలు : నగరంలోని హర్షిణి కాలేజీ నందు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సహకారంతో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళాను ప్రకాశం జిల్లా కలెక్టర్‌తో కలిసి ఒంగోలు శాసనసభ్యులు సతీమణి దామచర్ల నాగ సత్యలత ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా నాగ సత్యలత మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులందరూ ఈ జాబ్ మేళా నందు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో 25 కంపెనీలకు పైగా పాల్గొని 2వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. కావున అందరూ పాల్గొని వచ్చిన వారందరూ ఏదో ఒక్క ఉద్యోగంతో తిరిగి వెళ్ళాలి అన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హర్షిణి కాలేజీ చైర్మన్ గారంట్ల రవి, మెప్మా పీడీ, రవి పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర - కనిగిరి: స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు బాలికపై అసభ్యంగా ప్రవర్తించినటువంటి ఉపాధ్యాయుడు రంగారెడ్డిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక దరిశి చెంచయ్య భవనం నందు బుధవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ప్రవర్తించిన బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దైవంతో సమానం అయినటువంటి గురువు స్థానంలో ఉండి నీచమైన పనికి పాల్పడిన కీచక ఉపాధ్యాయుడిపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ పట్టణ మహిళా విద్యార్థి కో కన్వీనర్ భాగ్య మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం తీవ్రంగా ఖండించాలని నిన్న జరిగినటువంటి కీచక ఉపాధ్యాయుడి ఉదంతం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గూడూరు సురేష్, కో కన్వీనర్ తాహిద్, మండల కన్వీనర్ ఇఫ్రాజ్, పాల్గొనడం జరిగింది.

చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టీ. వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం లోని రికార్డులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి అడగటం జరిగింది. చింతల గూడెం, కొర్రప్రోలును సందర్శించి ప్రజల ఆరోగ్య స్థితి గతులను, ఆరోగ్య కేంద్రం నందు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకోవటం జరి గింది. రక్త హీనతతో భాద పడుతున్న వారిని సందర్శించి వారికి వెంటనే తగిన చర్యలు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారి డాక్టర్ యం యాగ్నిక్ కి సూచించటం జరిగింది. గర్భవతులకు అందుతున్న సేవలు గురించి స్వయంగా గర్భవతుల వద్దకు వెళ్లి విచారించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్. యం. యాగ్నిక్, శంకర్‌రెడ్డి స్టాఫ్ నర్సులు వసుందర దేవి, మంగమ్మ బాయి, యల్‌టి శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ ఏ. భరత్ భూషణ్ ఫీడర్ అబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-కొండపి : మర్రిపూడి మండలంలోని చిమట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద కందులు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం సందర్శించారు. రైతుల వద్ద నుండి కందుల కొనుగోలు విధానాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర రైతుకు అందజేయాలని కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులంతా ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్ కి రూ.7550 కి కందులను అమ్ముకోవాలని తెలియజేశారు. కందుల కొనుగోలుకు ముందుగా వ్యవసాయ శాఖ సిబ్బంది వద్ద సీఎం యాప్ నందు కొనుగోలు రిజిస్ట్రేషన్ చేయించాలని తెలియజేశారు. కొనుగోలు చేసే కందులలో తేమశాతం 12శాతం, మట్టి పదార్థాలు 2శాతం, కల్తీ గింజలు 3శాతం, దెబ్బతిన్న గింజలు 3శాతం, పాక్షికంగా దెబ్బతిన్న రంగు మారిన గింజలు 4శాతం, పూర్తిగా తయారు కాని ముడత గింజలు 3శాతం, పురుగు పట్టిన గింజలు 4శాతం తదితర నాణ్యతా ప్రమాణాలకులోబడి ఉన్న కందులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన కందుల రైతులకు ఆన్లైన్ పద్ధతి ద్వారా సరుకు గోడౌన్‌కు చేరిన తర్వాత రైతు బ్యాంకు ఖాతాకు నేరుగా చెల్లింపులు చేయండం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ అధికారి వెంకటేష్, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సాయి కుటుంబానికి అండగా వైసీపీ

జైలులో సాయిని పరామర్శించిన రవిబాబు

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలు జిల్లా జైల్‌లో ఉన్న ఈర్ల సాయిని వైసిపి ఒంగోలుకు నియోజకవర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు పరామర్శించారు. యాదవ కులస్థుడు అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన సాయిని ములాఖత్ ద్వారా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు కూడా ఉన్నారు. అతనికి, అతని కుటుంబానికి ధైర్యం చెప్పారు. బెయిల్ ఏర్పాటు చేయడానికి పార్టీ నుండి మద్దతు లభిస్తుంది అని చెప్పారు. ఎప్పుడు పార్టీ నుండి సహాయ సహకారాలు అందిస్తారు అని అన్నారు. అతని పై ఫాల్స్ కేసు నమోదు చేసి జైలు పాలు చేశారు. డబ్బులు అడిగిన నేరానికి అతని పై రేప్ కేసు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపారు. అతను గత 2 నెలల నుంచి జైలు జీవితం గడుపుతున్నారు. దీనికి ప్రధాన కారణం అతను వైఎస్ ఆర్‌సిపి పార్టీ కార్యకర్త అయి ఉండటంతో తెలుదేశం పార్టీ నాయకులు దగ్గర ఉండి యానాద కులస్తుల చేత కేసు పెట్టించడం జరిగింది.

ప్రశాంతంగా హిందీ పరీక్ష

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబందించి హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని మండల విద్యాశాఖధికారి బి.మస్తాన్ నాయక్ తెలియజేయడమైనది. మండలంలో మొత్తం 584మంది విద్యార్థులకు గాను 580 మంది హాజరువగా 4 విద్యార్థులు పరీక్షకు గైర్హాజరవ్వడం జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దోర్నాల నందు 284మందికి గాను281మంది హాజరువగా 03 విద్యార్థులు గైర్హాజరావ్వటం జరిగింది, రవీంద్ర ఉన్నత పాఠశాల, దోర్నాల నందు 150 మందికి గాను 150 మంది విద్యార్థులు హాజరైయున్నారు. వసంత జూనియర్ కాలేజీ, దోర్నాల నందు 150 మందికి గాను 149 హాజరువగా ఒక్కరు గైర్హాజరైయున్నారు. బుధవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ గిరిధర శర్మ, మూడు పరీక్ష కేంద్రాలను పరిశీలించి,, పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తంచేయడం జరిగింది.

పొలాల్లో మట్టి నమూనాలు సేకరిస్తాం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని చింతల, మర్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగులో ఉన్న మామిడి పంటను సందర్శించి రైతులకు సస్య రక్షణ చెర్యలు గురించి వివరించడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా వేసవిలో, పంట పొలాలు అయిపోయిన రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరణ చేసి మట్టి పరీక్షలు ఉచితంగా చేపించి మట్టి పరీక్ష కార్డులను కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. కార్డుల ఆధారంగా ఎరువులు యాజమాన్యం చేపట్టి నాట్లయితే పెట్టు బడి తగ్గించు కోవచ్చు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వ్యవసాయ యంత్రికరణ, పీఎం కిసాన్, ఈ పంట నమోదు, యాప్‌ల గురించి రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విఏలు, వీఆర్‌ఓ పిఎస్,రైతులు పాల్గొన్నారు.

పెద్ద ఓబినేనిపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండంలోని పెద్ద ఓబినేనిపల్లి, రెట్లపల్లి గ్రామాలలో బుధవారం వ్యవసాయాధికారి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పంట నమోదు చేపించు కున్న రైతులు సామాజిక తనిఖీ కొరకు రైతు సేవా కేంద్రం నందు గ్రామ సభలు నిర్వహించి జాబితాను ఉంచడం జరిగిందని, పంట నమోదు చేయించుకున్న రైతులు జాబితాను చూసుకుని ఏమైనా పొరపాట్లు ఉన్నట్లు అయితే ఈ నెల 22 లోపు గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద సరిచేయించుకోవాలని తెలిపారు. ఉద్యానవనాధికారి డి. శ్వేత మాట్లాడుతూ ఉద్యాన యాంత్రీకరణ పథకం కింద 50 శాతం రాయితీతో తైవాన్ స్ప్రేయర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పండ్ల తోటలు అనగా కొత్తగా మొక్కలు నాటుకున్న వారికి, హైబ్రిడ్ కూరగాయలు నాటుకున్న వారికి రాయితీ ఉందని తెలియజేయజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

'పేస్'లో ఎంబీఏ, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్



విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎం.బి.ఎ, ఇంజనీరింగ్ విద్యార్థులకు రెండు రోజుల డిజైన్ థింకింగ్ వర్క్‌షాప్ అనగా మార్చి 18, 19న నిర్వహించటం జరిగింది. ఎం.బి.ఎ విభాగానికి చెందిన గంటా స్మితా విద్యార్థులకు సమాజమునకు అవసరమైన నూతన వస్తువుల రూపకల్పన, వాటి ఉత్పత్తి క్రమం, వాటి ఉపయోగాలు మరియు మార్కెట్ నందు తెసుకోవలసిన జాగ్రతలు తెలియజేసారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండింగ్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సు ద్వారా విద్యార్థుల యొక్క నైపుణ్యత పెరుగుతుంది అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి, కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సి. వి.సుబ్బారావు, ఎంబిఏ విభాగధిపతి డాక్టర్ టి.మేరీ జోన్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది గంటా స్మితాకి కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

విశాలాంధ్ర - బాపట్ల : మహిళ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10 వేలు జరిమాన విధిస్తూ బాపట్ల ఆరోవ అడిషనల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కె. శ్యాంబాబు తీర్పు వెలువరించారు. కృష్ణాజిల్లా మైలవరం మండలం చంద్రగూడెం గ్రామానికి చెందిన బొల్లిపోగు రాణి పదో తరగతి వరకు చదివి 2012 సంవత్సరంలో గుంటూరులోని చైతన్య కళాశాలలో కేర్ టేకర్‌గా చేరారు. అక్కడే గారపాటి రాజశేఖర్ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తు ఉండటంలో ఇద్దరికీ పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఈ విషయం తెలుసుకున్న చైతన్య కళాశాల అధికారులు ఆమెను తమ స్వగ్రామానికి పంపించారు. 2013 సంవత్సరంలో సంక్రాంతి పండుగ తర్వాత ఆమె గుంటూరులోని వికాస్ నగర్‌లోని ఎన్ఆర్ఐ కళాశాలలో స్టూడెంట్స్ ఇన్‌చార్జ్‌గా చేరారు. రాజశేఖర్ చైతన్య కళాశాల లోనే పనిచేస్తు ఉంటూ తమ సంబంధాన్ని కొనసాగించారు. ఆమె వివాహం చేసుకోవాలని అతడిని అడుగుతున్నప్పటికి ఆ ప్రతిపాదనను తిరస్కరిస్తూ వస్తూన్నాడు. 2013 మార్చి 22వ తేదీన ఆమెను ఒప్పించి బాపట్ల మండలంలోని అడివి పంచాయతీలో మత్స్య శాఖకు చెంది శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ సమీపంలోని ఏకాంత ప్రదేశానికి తీసుకువచ్చి ఆమెతో లైంగిక కోరికను తీర్చుకున్న తర్వాత, రాజశేఖర్ పదునైన ఆయుధంతో ఆమెను పొడిచాడు. ఆమె అతను బారి నుండి తప్పించుకుంటూ వస్తూ శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్‌లోని 3వ గది నుండి ముళ్ల పొదలపై పడి మృతి చెందింది. మరుసటి రోజు 20 సంవత్సరాల వయస్సు కలిగిన ఆడ మనిషి శవం మెడ వద్ద, గొంతు మీద గాయాలు కలిగి రక్తపు మడుగులో పడి ఉన్నట్లు అడివి పంచాయతి వీఆర్వో ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి బాపట్ల రూరల్ ఎస్.ఐ. కోటేశ్వరరావు హత్య కేసుగా నమోదు చెయ్యగా అప్పటి బాపట్ల రూరల్ సీఐ వై. రామారావు కేసు దర్యాప్తు నిర్వహించి ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాగ్మూలం ఆధారంగా, నేరస్థలాన్ని పరిశీలించి సేకరించిన భౌతిక సాక్ష్యాదారాలను విశ్లేషించి హత్యకు కారకులైన నేరస్తుడు నేరం చేసినట్లు నిరూపించి అరెస్ట్ చేశారు. అనంతరం నిపుణుల నివేదికను జతచేసి సంబంధిత కోర్టులో అభియోగ పత్రం దాఖలు చెయ్యడం జరిగింది. బాపట్ల ఆరోవ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో కేసు విచారణకు రాగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ రామాంజినేయులు పర్యవేక్షణలో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె.శ్రీనివాస రావు, బాపట్ల జిల్లా కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్, సెషన్స్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి. శివయ్య లు సాక్షులు సరైన రీతిలో, నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, సరైన సమయంలో కోర్టుకు హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.శ్రీకాంత్ కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితుడిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాదారాలతో నిరూపించారు.

ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి పోలీస్ అధికారులను, సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చిన బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్, సెషన్స్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి. శివయ్య లు, ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

వృద్ధురాలికి రక్తదానం

విశాలాంధ్ర - అద్దంకి : రక్తహీనత సమస్యతో బాధపడుతున్న పట్టణానికి చెందిన కొత్త మాసు లక్ష్మి కోటేశ్వరమ్మ (70)కు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగి చిన్ని శ్రీనివాసరావు బుధవారం ఆమెకు రక్తదానం చేయించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ చుండూరి మురళి, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సంధి రెడ్డి శ్రీనివాసరావు, మల్లాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి కలెక్టర్ చేయూత

విశాలాంధ్ర - బాపట్ల : ఓ నిరుపేద కుటుంబానికి కలెక్టర్ జె వెంకట మురళి చేయూతనందించారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజా విజ్ఞప్తుల వేదికలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ అధికారులను విచారణకు ఆదేశించారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్ కుమార్‌కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి ఆ కుటుంబానికి అండచూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్‌కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజదిబోరా, తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

విశాలాంధ్ర - అద్దంకి : రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కే వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోందిలో ఏవో మాట్లాడుతూ రాయితీపై తొమ్మిది చెక్కల గొర్రులు ,తైవాన్స్ స్పేయర్లు, బ్యాటరీ స్పేయర్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పంటలో నమోదైన రైతులకు మాత్రమే రాయితీపై యంత్ర పరికరాలు అందిస్తామని తెలిపారు. వ్యవసాయ సహాయకులు ఖాజాబీ, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతకుంటపాలెం,పెద్దవారిపాలెంలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - పర్చూరు : రైతులకు రాయితీ పై ప్రభుత్వం యంత్ర పరికరాలు అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని చింతకుంటపాలెం, పెద్దివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా యంత్ర పరికరాలను 50 శాతం రాయితీపై సరఫరా చేయడం కోసం శ్రీకారం చుట్టిందని పర్చూరు మండలానికి 12 లక్షల రూపాయల వరకు వివిధ పరికరాలు సరఫరా చేయడం కోసం బడ్జెట్ కేటాయించడం జరిగింది తెలిపారు. కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది మధు మోహన్ ,నవీన్ రైతులు పాల్గొన్నారు.

చంద్రన్న స్వయం ఉపాధి పథకం రుణాలు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపాలిటీ పరిధిలోని బీసీ, ఈ బి సి, కాపు కులాల వారికి చంద్రన్న స్వయం ఉపాధి పథకం ద్వారా జనరిక్ మెడికల్ షాపుల కొరకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర బుధవారం తెలిపారు.

అర్హత కలిగిన వారు ఈనెల 22 లోపు సమీప సచివాలయాల యందు ఓబి ఎంఎంఎస్ పోర్టల్ నందు ఆన్లైన్లో దరఖాస్తులను నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్యాలను పూర్తి చేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి వేతనదారులకు పని కల్పించాలని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జాబ్ కార్డు దారునికి వందరోజుల పని కల్పించాలని దానికి తగిన విధంగా ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. ప్రతి వేతన దారుడికి 300 రూపాయల కూలి పడేవిధంగా మార్కెట్ ఇచ్చి పని చేయించుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పించి పంట కాలువలను త్రవ్వించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కంపోస్ట్ పిట్ల గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్క ఇంటిలో కంపోస్ట్ పిట్టు త్రవ్వించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎస్ని గ్రూపులను తిరిగి ప్రారంభించే విధంగా చేయాలని పెండింగ్‌లో ఉన్న గ్రూపులను ఒక వారంలో పూర్తి చేయాలన్నారు. హార్టికల్చర్ మరియు ఇతర ప్లాంటేషన్ ల గురించి రైతులను అవగాహన కల్పించి అంచనాలు తయారు చేసే విధంగా పనిచేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వేతన దారులకు ప్రాధాన్యత నిచ్చి ముందుగా వారికి పని కల్పించాలని తెలియజేశారు. 2025 -26 సంవత్సరానికి సంబంధించి పనులకు ప్రణాళికలు రూపొందించి ఆమోదం తీసుకోవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ ఏ మాలతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షలకు 42 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : బుధవారం జరిగిన పదవ తరగతి హిందీ పరీక్షకు 42 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి పులి లాజర్ తెలిపారు. కావూరు పరీక్షా కేంద్రంలో 21 మంది, చెరుకుపల్లి కేంద్రంలో 4గురు, గుళ్ళపల్లి పరీక్షా కేంద్రంలో10గురు, వనజాచంద్ర పాఠశాలలో7గురు పరీక్షకు హాజరు కాలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షా విధానాన్ని రాష్ట్ర అబ్జర్వర్ గంగాభవానీ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారని ఆయన అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - అద్దంకి : జె.పంగులూరు మండలం అలవలపాడు క్రాస్ రోడ్డు జాతీయ రహదారిపై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఐదుగురు గాయపడ్డారు. ముప్పవరం గ్రామానికి చెందిన మిరప కూలీలు ఆటోలో రావినూతల వెళ్తుండగా అలవలపాడు క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఆటో రోడ్డు డివైడర్ను ఢీకొని బోల్తాపడటంతో ఆటోలో ఉన్న కూలీల మేస్త్రి అశ్రీం అక్కడికక్కడే మృతిచెందగా. ఐదుగురు కూలీ లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన కూలీలను 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

వైభవంగా లక్ష్మీనృసింహుని తిరునాళ్లు

విశాలాంధ్ర - బల్లికురవ : సంతమాగులూరు మండల పరిధిలోని ఏల్చూరు గ్రామంలోని స్వయంభువుగా వేంచేసియున్న రాజ్యలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి 57వ వార్షిక తిరునాళ్ల మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కొండ దిగువన కొలువుదీరిన శ్రీబాలప్రసన్నాంజనేయునికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వినుకొండ శ్రీనివాసమూర్తి, సత్యవరప్రసాద్, సత్యబాబు, నరసింహమూర్తి, శరత్ బాబు ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్వామి,ఆంజనేయ స్వామికి విశేష పూజలు,అభిషేకాలు,ఆకు పూజలు నిర్వహించి పచ్చి పూలతో విశేషంగా అలంకరించా రు.ఉదయం నుంచి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రంపైకి వెళ్లి గుహలో ఉన్న లక్ష్మీనరసింహస్వామిని,రాజ్యలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.దాతల దాతృత్వంతో తిరునాళ్ల సందర్భంగా భక్తులకు మంచినీరు,పులిహోర పంపిణీ చేశారు.తిరునాళ పుష్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎస్సై పట్టాభిరామయ్య పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - అద్దంకి : విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్య లు పరిష్కరించాలని కోరుతూ స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం నందు బుధవారం ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత కలిగిన వారికి విద్యుత్ సబ్‌స్టేషన్ల యందు షిఫ్ట్, కంప్యూటర్ ఆపరేటర్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. సమస్యల వినతి పత్రాన్ని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్ మస్తాన్‌రావుకు అందజేశారు.

న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా జాన్ బాబు, రుక్సానా

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా పూరిమెట్ల జాన్ బాబు, షేక్ రుక్సానా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సంయుక్త కార్యదర్శిగా కాసా అశోక్ కుమార్, కోశాధికారిగా కరి ప్రవీణ్ నూతనంగా ఎన్నికయ్యారు. న్యాయవాదుల సంఘం ప్రతినిధులకు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

సింగరకొండలో పుల్లెల గోపీచంద్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అద్దంకి : ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పద్మశ్రీ పుల్లెల గోపీచంద్ బుధవారం సాయంత్రం కుటుంబ సమేతంగా సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ముందుగా ఆలయ ధ్వజ స్తంభం వద్ద పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

కృత్రిమ పాదాల కోసం పరీక్షా శిబిరం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పోలియో వ్యాధి బాధి తులకు, కృత్రిమ పాదాలు అవసరమైన వారికి కృత్రిమ పాదాల కోసం ఉచిత పరీక్షా శిబిరాన్ని నిర్వ హిస్తున్నట్లు ఆవోపా చీరాల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ తెలిపారు. కుసుమ శ్రీనివాసన్, కృష్ణ కుమారి, ఆవోపా మహిళా విభాగం, చీరాల, ఖమ్మం రోటరీ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 8 వ తేదీ మంగళవారం చీరాల ఆవోపా ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి శిబిరం ప్రారంభమవు తుందన్నారు. పేర్ల నమోదు కొరకు 738244 2241, 9440559984లను సంప్రదించాలని కోరారు. వెంకట రామయ్య, శ్యామ సుందరరావు, భాగ్యలక్ష్మి, సాంబశివరావు, గురుప్రసాద్, నారాయ ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ లోని టెక్స్‌టైల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధనరావు చిలుకోటి అనే అధ్యాపకుడికి టెక్స్ టైల్ టెక్నాలజీ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అం దించిందని వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'క్యారక్టరైజేషన్ ఆఫ్ లైఫా అంగస్టీ ఫోలియా ఏ లీఫ్ ఫైబర్స్ ఎక్స్‌ట్రాక్టెడ్ బై కెమికల్ ప్రాసెస్ అండ్ ఇట్స్ అప్లికే షన్స్ ఇన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కెమికల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రమేష్ నాయుడు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 1 ఎస్‌సీఐ, 1 స్కోపస్ పేపర్ పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధనరావు చిలుకోటిను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, డీన్లు, అధిపతులు, సిబ్బంది అభినందించారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - చీరాల : పట్టణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సేవలు అందించామని ఈ వైద్య శిబిరంలో చెకప్ చేయించుకున్న వారికి ఉచిత ఒపీ మందుల ఖర్చులో యాభై శాతం రాయితీ ఆసుపత్రి సిబ్బంది అందిస్తుందని మహాత్మ గాంధీ క్లాత్ మార్కెట్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్ అన్నారు.బుధవారం చీరాల మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ 46 వ వార్షికోత్సవ సంద ర్భంగా గుంటూరులో వికాస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం గాంధీ మార్కెట్ లో ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో వేస్కులర్ సర్జన్ డాక్టర్ నాగుల పాటి సురేంద్ర గుండె వైద్య నిపుణులు డాక్టర్ బి నాగరాజు,న్యూరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ పి సురేష్ బాబు,మార్కెటింగ్ హెడ్ ఉమామహేశ్వర రావు పాల్గొన్నారన్నారు. క్లాత్ మార్కెట్ కమిటీ విజ్ఞప్తి మేరకు మరో మూడు నెలల్లో మరో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని వికాస్ హాస్పిటల్ యాజమాన్యం హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మార్కెట్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ వైస్ ప్రెసిడెంట్ రాఘవ, సెక్రటరీ తాత కుమారస్వామి,ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు నరసింహమూర్తి సాతులూరి వికాస్ హాస్పిటల్ సిబ్బందికి మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

ఇసుకాసురుల బరితెగింపు.. యువకుడి మృతి

విశాలాంధ్ర - కర్లపాలెం : ఇసుకాసురుల బరితెగింపుతో అడ్డగోలుగా అనుమతులు లేకుండా పచ్చని పంట పొలాల్లో ఇసుక తవ్వకా లు చేపట్టిన గుంటలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం కర్లపాలెం మండ లంలోని యాజలి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఇటీవల ఇసుకాసురులు పంట పొలాల్లో 20 నుంచి 30 అడుగుల మేర ఇసుక తవ్వకాలు చేపట్టారు. దీంతో పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి నీటితో నిండి పోయాయి. గ్రామానికి చెందిన ఉన్నం ప్రవీణ్ (15) ఏళ్ల ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందాడని తెలిపారు. చేతికి అందివచ్చిన కుమారుడు విగతజీవిగా ఉండటం చూసి తల్లిదండ్రులు భోరున విలపిస్తున్నారు. గ్రామంలో విషాదచాయ లు అలుముకున్నాయి.

అధికారుల నిర్లక్ష్యం ఇసుకాసురులు అడ్డగో లుగా ఇసుక తవ్వకాలు చేపట్టటం వలన ఓ వైపు పంటలు పండకపోగా మరో వైపు పశువులు చనిపోతున్నాయని ఆయా గ్రామస్తులు ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు పెడచెవున పెడుతు న్నారు. అధికారులు అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకుంటే గుంటల ఏర్పడేవి కావని అధికారుల నిర్లక్ష్యమే యువకుడి మృతికి కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ముమ్ముందు ఇసుక తవ్వకాలు జరగకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి హామీ పథకం పనులను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర - నరసరావుపేట : పలనాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు నగరికలు పర్యటనలో భాగంగా చల్లగుండ్ల వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనులను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల తో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న కూలీ నిధులు ఎంతవరకు సరిపోతు న్నాయా దానిపై ఉపయోగం ఉందా వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా నీడ ఉందా, మంచినీటిని తెచ్చుకుంటు న్నారా అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపల పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రతను బట్టి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫామ్ పాండ్స్ ఉన్న రైతులతో మాట్లాడుతూ జామా మొక్కలు ఎన్ని రోజులకు క్రాప్ వస్తుంది ఎక్కడినుంచి తెచ్చుకున్నారు, దీనిపై రైతులు స్పందిస్తూ జంగారెడ్డిగూడెం నుంచి తెచ్చుకో న్నామని, ఎన్నిక ప్రక్రియ తామే చూసుకు న్నామని అవసరమైన పేమెంట్లు చేసేమని తెలిపారు. జాగ్రత్తగా చేసుకో వాలని కలెక్టర్ సూచించారు. ఈ- శ్రమ కార్డ్ అందరికీ ఉన్నాయా? వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధలింగమూర్తి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంటీఎంసీలో స్వచ్ఛ-మంగళగిరి

విశాలాంధ్ర - మంగళ గిరి : స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమంలో భాగంగా బుధ వారం మంగళగిరి పట్టణం 4వ వార్డులోని ఆంజ నేయ స్వామిగుడి, గవర్నమెంట్ స్కూలు, ఎస్టీ కాలనీ, ద్వారకా నగర్, జెండా చెట్టు సెంటర్, ఏరియాలో అధికారులు, కూటమి నాయకులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టి, స్వచ్ఛ మంగళగిరి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. వార్డులలో చెత్త తొలగించడంతో పాటు డ్రైనేజీలలో పూడిక తీశారు. రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ ఎస్.అలీం బాషా మాట్లాడుతూ స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కె.శకుంతల, సెక్రటరీ ఎం.దివ్యకుమారి, అసిస్టెంట్ ఇంజనీరు కుమా రి, అసిస్టెంట్ ఇంజినీర్ అనూష, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఆర్.ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్ పాల్గొన్నారు.

లీజు లైసెన్స్ హక్కుల కోసం బహిరంగ వేలం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బగలాముఖి అమ్మవారి దేవస్థానంలో బుధవారం ఉదయం 11 గంటలకు శ్రీ అమ్మవారి దేవస్థానం ఆవరణలో లీజు లైసెన్స్ హక్కుల కొరకు బహిరంగ వేలం నిర్వహించగా 24 మంది హాజరు కాగా అందులో 12 మంది ప్రధమ ధరావత్తులు చెల్లించి పాటలో హెచ్చు పాటదారులుగా పాల్గొన్నారు.ఆలయంలో లైటింగ్ డెకరేషన్ కొరకు శ్రీ కొండవీటి జగదీష్ రూ.1,12,000, వంట పాత్రలు సామాన్లు సప్లై చేయుట కొరకు కానగంటి లోకేష్ రూ.73,000 శ్రీ అమ్మవారికి భక్తుల సమర్పించు చీరలు సేకరించుకొను హక్కులకు బాపట్ల శ్రీనివాసరావు రూ 94,000 లకు బహిరంగ వేలం పాటలలో లీజు లైసెన్సు పొందుటకు హెచ్చుపాట దారులుగా వాడుకున్నారు.ఈ బహిరంగ వేలం పాట నిర్వహణ బాపట్ల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎమ్ గోపి, ఆలయ పూజారులు భక్తుల సమక్షంలో పాటలు నిర్వహించామని కార్యనిర్వహణ అధికారి జి.నరసింహమూర్తి బుధవారం తెలిపారు.

రేపల్లె అభివృద్ధికి నాలుగు కోట్లు మంజూరు

మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పట్టణాన్ని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కృషి చేస్తున్నారని రేపల్లె మున్సిపాలిటీకి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు నాలుగు కోట్లు రూపాయలు మంజూరు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయలతో పురపాలక సంఘ అతిథి గృహం, కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం,35 లక్షల రూపాయలతో చంద్రమౌళి పార్కులో గ్రంథాలయ నూతన భవనం,65లక్షల రూపాయలతో పట్టణంలో రెండు మూడు నాలుగు ఐదు వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు,వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని కమిషనర్ సాంబశివరావు తెలిపారు.

శక్తి పీఠానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎన్ఆర్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెక్క చెన్న నారాయణ ఆర్థిక సహకారంతో నారాకోడూరులో నూతనంగా నిర్మించబడుచున్న ఏకైక గాయత్రి పరివార్ శక్తిపీఠ భవన నిర్మాణానికి చీరాల శాఖ ఇన్‌ఛార్జి దివ్వెల వెంకట రాధా కృష్ణమూర్తికి రూ.10,116లు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ళ గురుప్రసాద్, చెక్క చెన్ననారాయణ, వీరాంజనేయులు,రమేష్ బాబు, పూర్ణా, తిరుపతి రావు,సుబ్బారావు,దరియాసాహెబ్,మోహనరావు,రామబ్రహ్మం, చెంగల రాయుడు,ప్రసాద్,వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసిన గణేష్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రేపల్లె నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ బుధవారం ఉండవల్లి లోని వైసీపీ అధినేత జగన్మో హన్ రెడ్డి నివాసంలో ఆయన ను కలిశారు. పార్టీ బలోపేతా నికి కార్యకర్తల సమీకరణ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని అధినాయకుడు ఆయనకు సూచించారు. వచ్చే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి గణేష్‌కు సూచించారని ఆయన తెలిపారు.

దర్శి ఏఎంసీ చైర్‌పర్సన్‌గా నాగవేణి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా టీడీపీ సీనియర్ నాయకులు దారం సుబ్బారావు సతీమణి నాగవేణి నియమిస్తున్నట్లు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రకటించారు. బుధవారం సాయంత్రం దర్శిలోని డాక్టర్ లక్ష్మీ నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీల అధ్య క్షులు, ముఖ్య నేతలతో జరిగిన పార్టీ సమావే శంలో దారం నాగవేణి ఏకగ్రీవంగా మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు సహకారంతో నియమించినట్లు ప్రకటించారు. దర్శి మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా నాగవేణి ని నాయకులందరూ ఆమోదించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలన్న సంకల్పంతోనే కీలకమైన మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని మన మహిళా నాయకురాలు నాగవేణి ని నియమించడం జరిగినట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, జనసేన, బిజెపి నాయకుల సంపూర్ణ సహకారంతో నాగవేణి నియామకం జరిగిందని ఆమె తెలిపారు. కాపు సామాజిక వర్గానికి చెందిన నాగవేణి నియామకం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పార్టీ నాయకుల అభిప్రాయాలను మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు, ఉప ముఖ్యమంత్రి వరకు పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు, మన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ద్వారా మన జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ ద్వారా చైర్మన్‌తో పాటు పార్టీలో కీలక నేతలను నెంబర్లుగా ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ సందర్భంగా దారం సుబ్బారావు నాగవేణి దంపతులు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన మన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకి, నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కడియాల రమేష్, నారపుశెట్టి పిచ్చయ్య నియోజకవర్గం లోని పార్టీ ముఖ్య నాయకులకు, జనసేన, బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, యాదగిరి వాసు మరియు సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, మాజీ ఎంపీపీ మంద లపు వెంకట్రామయ్య, కాట్రాజు నాగరాజు, మాజీ జడ్పీటీసీ నాగరాజు, చెంచయ్య, రమ ణారెడ్డి టిడిపి, జనసేన, బిజెపి, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - బాపట్ల : అక్రమాలకు భూకబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు కలెక్టర్ వెంకటమురళిని ఎస్పీ తుషార్‌డూడిని కోరారు. ఏపీజేయు అధ్యక్ష, కార్యదర్శులు అన్నపరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, అరిగెల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చేసిన ఫిర్యాదులపై సమస్యలను పరిష్కరించకుండా తప్పుడు నివేదికలతో అవినీతి రెవెన్యూ అధికారులు జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్పీలను కలిసిన వారిలో జర్నలిస్టులు బడుగు విజయ భరత్, యాడ్స్ రవి, ఆట్ల బాలాజీ రెడ్డి, సుధాకర్, దిలీప్ తదితరులున్నారు.

శేష వాహనంపై వెంకటేశ్వరుడు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె పంచాయతీల గల వెలుగొండ క్షేత్రంలోని శ్రీ వెలు గొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి శేష వాహనంపై వెలుగొండ పురవీధుల్లో ఊరేగారు. ఆలయ ప్రధాన అర్చకులు నంద్యాల ప్రసాద్ ఆచార్యులు కొడవట గంటి వెంకటరమణ ఆచార్యులు, భార్గవ రమణాచార్యులు ఆధ్వర్యంలో స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. హెూమాలు పూజలు చేసి మేన తాళాలు మంగళ వాయిద్యాలతో వెలుగొండ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. మారెళ్ళ నాగ వెంకట దిలీప్ కుమార్ నాగేశ్వరరావు తిరుపతి రావు దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు బ్రాహ్మణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణ అన్నదాన సత్రం అభివృద్ధికిసహకరించిన ఏచంద్రశేఖర్ పి చెన్నయ్య భార్య భాగ్యలక్ష్మి రామాంజనేయులను సన్మానించారు.

22న జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల హాకీ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జిల్లా జూనియర్ బాలబాలికల హాకీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు ఏవి రమణారెడ్డి ఏ సుందరరామిరెడ్డి ఒక ప్రకటన ద్వారాతెలిపారు, హాకీ పట్ల ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం తీసుకొని 22వ తేదీ ఉద యం 9 గంటలకు రావాలన్నారు. ఈ ఎంపికలకు వచ్చేవారు 01/01/2006 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు పూర్తి వివరాలకు పిఈటి తిరుమ లశెట్టి రవికుమార్ 9951578357ను సంప్రదించాలని వారు కోరారు.

పశువుల సంరక్షణ పట్ల జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : వేసవి ఎండలతీవ్రతకు పశువులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని పశు పోషకులు పశువుల పట్లసంరక్షణ జాగ్రత్త పద్ధతులు పాటించాలని జిల్లా పశు వైద్య అధికారిని డాక్టర్ బేబీ రాణి అన్నారు. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని పేర్నమిట్ట పశు వైద్యశాల నందు గురువారం గాలికుంటు టీకా నివారణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బేబీ రాణి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులకు టీకాలు వేయించడం వలన కలిగే వివిధ ఉపయోగాలు గురించి వివరించారు. పశువులలో తీసుకోవలసిన జాగ్రత్త గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాకల చిరంజీవి రైతులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలు ఆర్థికంగా ఎదగాలి

కేసన శంకర్రావు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వాణిజ్య ప్రతినిధుల రాష్ట్ర సదస్సు సి ఎస్ ఆర్ ఇన్ఫ్రా సువర్ణ గంధం ప్రా జెక్ట్ వెంచర్ చైర్మన్ సీహెచ్ రాజు ఆధ్వర్యంలో బుధవారం బీసీ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేసన శంకర్రావు మాట్లాడుతూ బీసీలు సహకరించుకుంటూ ఆర్థికంగా ఎదగాలని, బీసీల ఆర్థిక అభివృద్ధికి , వ్యాపార అభివృద్ధికి బీసీ సంక్షేమ సంఘం తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తుందని తెలిపారు. అతి చిన్న వయసులో 80 ఎకరాలలో ఫార్మల్ అండ్ వెంచర్ ఏర్పాటు చేసి మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో భవిష్యత్ అవస రాలకు అనుగుణంగా పెట్టుబడుదారులకు మంచి లాభసాటిగా ఉండే విధంగా ఏర్పాటు చేసిన సిహెచ్ రాజును అభినందించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సోమ రాజు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలంగా మారిన వినుకొండ ఆర్టీసీ బస్టాండ్

విశాలాంధ్ర - వినుకొండ : వివిధ పనులపై ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తున్న ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను ఎక్కువసేపు అక్కడే ఉంచడంతో బస్టాండ్ అంతా వాహ నాలతో మూసుకుపోతున్నది. దీంతో బస్సు డ్రైవర్లకు ముందుకు వెళ్లాలన్న, రివర్స్ చేసుకోవాలన్న పలు ఇబ్బందులు పడుతు న్నారు. పొర పాటున ద్విచక్ర వాహనాలకు బస్సులు తగిలితే ఇక పంచాయతీలు పెట్టుకుంటున్నారు. ఇక బస్టాండ్ లో పల, బస్టాండ్ ముందు ఆర్టీసీ షాపులు అద్దెకు తీసు కున్న వారు తమ పరిధికి మించి షాపులు ముందు ఆక్రమించి బస్టాండ్ మూసుకుపోయే విధంగా వ్యవ హరిస్తున్నారు. ఇక ఆర్టీసీ అధికారి ఒకరు సెలవులో ఉండగా ఇన్చార్జిగా ఉన్న ఇతర డిపో అధికారి చుట్ట పు చూపుగా వచ్చి పోతుంటారు. ఇక స్థానిక అధికారులు విధులకు హాజరయ్యి పూర్తిస్థాయిలో బస్టాండ్ పై అజమాయిషి చూపకపోవటంతో బస్టాండ్ గందరగోళంగా మారుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు జోక్యం చేసుకొని.. ప్రతిరోజు ఇతర డిపోల నుండి వందలాది బస్సులు వచ్చి వెళుతుంటాయి అన్న విషయాన్ని గుర్తించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేసి ద్విచక్ర వాహనాలను బస్టాండ్ లో పెట్టకుండా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

నిర్దేశిత సమయానికే ఆహారం అందించాలి: కమిషనర్

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : అన్న క్యాంటీన్లలో ప్రతిరోజు నిర్దేశిత సమయానికే ఆహారం అందించాలని నగర కమి షనర్ పులి శ్రీనివాసులు ఆదేశిం చారు. గుంటూరు నగరం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీ న్‌ను బుధవారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లను ప్రతిరోజు నిర్దేశిత సమయానికి ఆహారం అందించాలన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అంద లేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరి గేలా అక్షయపాత్ర సిబ్బంది చూడాలన్నారు. ప్రజలు క్యాంటీన్‌లో అందే ఆహా రంపై తమ అభిప్రాయాలనుక్యూఆర్‌కోడ్ ద్వారా తెలియచేయవచ్చని చెప్పారు.

రైల్వే గేటు మూసివేత

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని జగ్గంబోట్ల కృష్ణాపురం స్టేషన్ వద్ద ఉన్న రైల్వే గేటును ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో గేటు మూసివేస్తున్నట్లు వారు వెల్లడించారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని, గిద్దలూ రు, కంభం, తురిమెళ్ళ, రాచర్ల వైపు వెళ్లే వాహన దారులు రైల్వే గేటు ప్రక్క నుంచి కృష్ణాపురం గ్రామం నుంచి వెళ్లాలని తెలిపారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - చిలకలూరిపేట : చిలకలూరిపేట మండల పరిధిలో శనగల కొనుగోలు కేంద్రాన్ని బుధ వారం ప్రారంభించారు. రబీ 2024-25 సంవత్స రంలో శనగ పంట వేసిన రైతులను ఈ పంట ద్వా రా నమోదు చేస్తారని కొనుగోలు కేంద్రాల ద్వారా శనగ అమ్ముకోదలచిన రైతులు సంభందిత రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యసాయాధికారి టి శ్రీలత రైతులకు తెలి పారు. శనగ మద్దతు ధర రూ 5,650 తో మార్కెఫేడ్ ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతుందని తెలిపారు. అలాగే కందులను కూడా రూ 7,550 తో కొను గోలు చేస్తున్నట్లు వెల్లడించారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - నూజెండ్ల : మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం చలివేంద్రంను ఏర్పాటు చేశామని ఎంపీపీ మేడమ్ జయరామి రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకూడదని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ఎండలో ఎక్కువగా ఉన్నందున చిన్నారులు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముంద్రు సుబ్బారావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 20 । మార్చి । 2025

రైతులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : వ్యవసాయంపై ఆధారపడిన జిల్లాలోని రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు, అన్ని విభాగాల కార్పొరేషన్ రుణాలు, కిసాన్ డ్రోన్స్, ఎన్ ఎల్ ఎం పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలన్నారు. గేదెల బీమా కొరకు పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.10,054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,154 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.862 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.514 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.168 కోట్లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఇతర రంగాలకు రుణాలు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ. 13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలు నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 1. 89 లక్షల మంది కౌలు రైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్లు రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. ముద్ర రుణాల మంజూరులో ప్రస్తుతం 44.40 శాతం లక్ష్యం కాగా, నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశం ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, అధికారులు, పాల్గొన్నారు.

రేపల్లె-చల్లపల్లి బస్ సర్వీసులను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె - చల్లపల్లి కృష్ణా జిల్లా డిపోకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఆదర్శ వేదిక బుధవారం రేపల్లె ఆర్టీసీ డిఎం సునీల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. భక్తులకు అతి సమీపంలో ఉన్న మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుండి జిల్లాల నుండి రేపల్లెకు తరలి వస్తారని రేపల్లె నుండి చల్లపల్లి, మోపిదేవి,కి భక్తులు ప్రయాణం చేయాలంటే బస్సు సర్వీసులో లేకపోవడంతో నిరాశ గురవుతున్నారన్నారు. బస్ సర్వీసులు లేక ఆటోలు లేకపోవడంతో భక్తుల ప్రయాణం నరకయాతనమయంగా ఉందని ఆదర్శ వేదిక కన్వీనర్ ఎడ్లపల్లి కిషోర్ బాబు, సభ్యులైన కొడాలి ఆనందరావు, కోనపు రెడ్డి వెంకటేశ్వర్లు, సాయి కృష్ణమాచార్యులు, గుంటి సాంబశివరావు వివరించారు.

పోలీసుల అదుపులో యువకులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మంగళవారం రాత్రి బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం ఆర్ఓబి బ్రిడ్జి మేట్ల వద్ద మాదకద్రవ్యాలు వినియోగించిన ఇరువురు యువకులను పట్టణ సీఐ రాంబాబు అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి యువకులు ఉపయోగించిన సిరంజి లను స్వాధీనం చేసుకున్నారు. మరో యువకుడు కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

23న మార్టూరులో శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర - మార్టూరు : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మార్చి 23న ఆదివారం ఉదయం 9గంటలకు మార్టూరులోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరగనున్నది తిరుమల దేవాలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి భక్తులు పాల్గొని కళ్యాణ తిలకించి ,అన్నదానం స్వీకరించాలని ఆలయ కమిటీ కోరారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండలంలోని చెన్నుపల్లివారిపాలెం గ్రామంలో గత కొన్ని రోజులుగా ఉపాధి హామీపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధిహామీ పనులు చేసేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అధికారులు సైతం పనులను పర్యవేక్షిస్తూ కూలీల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధి కూలీలు పనులు చేసే సమయంలో తప్పకుండా జాగ్రత్తలు వహించాలని గ్రామ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. కొనసాగుతున్న ఉపాధి హామీ పనులుచేస్తున్న కూలీలకు కొలతల ప్రకారం కూలి అందజేయాలని సర్పంచ్ అధికారులకు తెలిపారు.ఆయన బుధవారం చెన్నుపల్లి వారిపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను పర్యవేక్షించారు.ఉపాధిహామీ పనుల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

బాధితులకు అండగా సీఎం సహాయ నిధి

మద్దులూరి మహేంద్రనాథ్

విశాలాంధ్ర - చీరాల : ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని టీడీపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ అన్నారు.బుధవారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి నుండి వచ్చిన రూ.41,03,192 చెక్కులను బాధితులకు చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్యకి బాధితులు కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర అభినందనీయం

విశాలాంధ్ర - బాపట్ల : వ్యవసాయ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర అభినందనీయమని, వారి సహాయ సహకారాలు ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణనిస్తాయని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయ ఉప కులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో నూతనంగా నిర్మించబడిన ఆలమ్ని హౌస్ మొదటి అంతస్తును ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించబడిన ఈ వసతి గృహం అతిథులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూ నరాణి కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సమన్వయాన్ని కొనియాడారు. విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ పి.వి.సత్యనారాయణ, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ జి. కరుణాసాగర్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు శక్తి యాప్

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి యాప్ మహిళలకు ఆపద సమయంలో ఉపయోగప డుతుందని అద్దంకి సీఐ ఆరాధ్యుల సుబ్బరాజు అన్నారు. మహిళలు రాత్రుల యందు ప్రయాణాలు చేసేటప్పుడు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ మొబైల్ నందు శక్తి యాప్‌లో ఎస్ఓఎస్ బటన్ నొక్కితే వెంటనే లొకేషన్‌తో సహా పోలీసులకు సమాచారం అందుతుందని, పోలీసులు వచ్చి భద్రత కల్పిస్తారు అన్నారు. ప్రతి ఒక్కరు తమ సెల్ ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

ముస్లిం స్మశానవాటికల శుభ్రతకు చర్యలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని శాంతినగర్ ముస్లింల స్మశాన వాటికను మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు.రంజాన్ పండుగ సమీపిస్తున్నందున స్మశాన పరిసరాలను శుభ్రం చేయించాలని మత పెద్దలు కమీషనర్‌ని కోరారు. సత్వరమే స్మశాన పరిసరాలను బాగుచేయాలని సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,శానిటరీ ఇనిస్పెక్టర్,డి.శ్రీనివాసరావు ఉన్నారు.

బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అవినాష్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ సభ్యులు దగ్గుమల్లి కిరణ్, దండమూడి కిషోర్‌లు తెలిపారు. కంచర్ల అవినాష్ గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండు పర్యాయములు పని చేశారన్నారు. బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆయనను సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంచర్ల అవినాష్ పలువురు ప్రముఖులు అవినాష్ మిత్రమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జలజీవన్ మిషన్‌కు నిధులు మంజూరు

విశాలాంధ్ర - బాపట్ల : జలజీవన్ మిషన్ కింద జిల్లాకు రూ. 149 కోట్లతో 337 పనులు మంజూరు అయ్యాయని కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్టిక్ వాటర్ శానిటేషన్ మిషన్ జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సమగ్ర నీటి సరఫరా పథకాలను, తాగునీటి బోర్ల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణనీటిసరఫరా శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ అనంత రాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ,గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ కృష్ణ, ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.